

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 326 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 5-9-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు






## కోటి ఇళ్ల మైలురాయిని దాటిన కార్యక్రమం - 40 రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఇళ్ల సందర్శన - ప్రజలకు ప్రభుత్వ పనితీరుపై వివరణ - సమస్యల పరిష్కారానికి టీడీపీ శ్రేణుల కృషి - నేతలు, కార్యకర్తలకు లోకేశ్ అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 40వ రోజు నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కోటి ఇళ్ల సందర్శన మైలురాయిని అధిగమించింది. శుక్రవారం ఒక్కరోజే అదనంగా 1.30 లక్షల ఇళ్లను సందర్శించడంతో మొత్తం సందర్శనల సంఖ్య కోటికి చేరింది. రాష్ట్రంలో మొత్తం 1,35,91,105 ఇళు ఉండగా, ఇప్పటివరకు సందర్శించిన ఇళ్ల సంఖ్య 73.6 శాతానికి చేరడం విశేషం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్క దాన్ని కూడా మినహాయించకుండా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' పేరిట ఈ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు రోజుకు సగటున 2 లక్షలకుపైగా ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వ పనితీరును వివరిస్తూనే ఆయా కుటుంబాల సమస్యలను,

3లో





## - నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం - నారాయణపేట జిల్లా మద్దూరులో డిగ్రీ కళాశాల, - గురుకుల పాఠశాల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం - నేడు కొడంగల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం - ఉత్తమ ఉపాధ్యాయులకు సీఎం చేతుల మీదుగా అవార్డులు - నకిరేకల్‌లో నేడు పలు ప్రారంభోత్సవాలు, బహిరంగ సభ

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలో జరుగుతున్న హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనులను, నారాయణపేట జిల్లా మద్దూరులో జరుగుతున్న డిగ్రీ కళాశాల, గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం స్వయంగా పరిశీలించారు. హకీంపేట ఎడ్యుకేషనల్ హబ్‌లో భాగంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంజనీరింగ్, ప్రభుత్వ మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపి, పారా మెడికల్ కళాశాలలు, 430 పడకల ఆసుపత్రి,

4లో





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** ఇటలీ రాజకీయ చరిత్రలో ప్రధాని జార్జియా మెలోని నూతన అధ్యాయాన్ని లిఖించారు. రెండో ప్రపంచ యుద్ధం (ాశీర్-ఝుతీ) తర్వాత ఇటలీలో అత్యంత సుదీర్ఘకాలం పాటు నిరంతరాయంగా పాలించిన ప్రధానమంత్రిగా ఆమె రికార్డు సృష్టించారు. 1,413 రోజుల పాటు నిరంతరంగా పదవిలో కొనసాగడం ద్వారా, గతంలో సిల్వియో బెర్లుస్కోనీ నేతృత్వంలోని ప్రభుత్వం (2001-2005) పేరిట ఉన్న 1,412 రోజుల రికార్డును మెలోని దాటేశారు. ఈ చరిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనికి సోషల్ మీడియా వేదికగా (శ) ప్రత్యేక అభినందనలు తెలిపారు. 'ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా పనిచేసిన ప్రధానమంత్రిగా నిలిచిన నా మిత్రురాలు, ప్రధానమంత్రి మెలోనికి అభినందనలు. ఈ మైలురాయి ఆమె నాయకత్వంపై ఇటలీ ప్రజలకు ఉన్న నమ్మకానికి, విశ్వాసానికి ప్రతిబింబం' అని ప్రధాని మోదీ శలో పోస్ట్ చేశారు. దౌత్య, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడంలో మెలోని వ్యూహాత్మక సహకారాన్ని నొక్కిచెబుతూ ప్రధాని మోదీ.. 'భారత్-ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆమె స్నేహం కూడా కీలక పాత్ర పోషించింది. మన ఇరు దేశాల ప్రజల కోసం ఒక సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించడానికి, మన సన్నిహిత సహకారాన్ని కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాను'. రాబోయే సంవత్సరాల్లో ఆమె నిరంతర విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నానని మోదీ తన శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత గత 80 ఏళ్లలో దాదాపు 68 ప్రభుత్వాలు మారిన ఇటలీ రాజకీయాల్లో, ఒక ప్రభుత్వం పూర్తికాలం స్థిరంగా కొనసాగడం అత్యంత అరుదైన విషయం.

# రాజధానికి రక్షణ కవచం!

## - రద నివారణే లక్ష్యంగా కృష్ణా నది కుడి కరకట్ట విస్తరణ - రూ.443 కోట్లతో మూడు ప్యాకేజీలుగా ఈ1 రోడ్డు అభివృద్ధి - తొలిసారిగా 1954లో 5.50 మీ. వెడల్పుతో కరకట్ట నిర్మాణం - ప్రస్తుతం దీన్ని 24 మీ. వెడల్పుకు పెంచుతున్న ప్రభుత్వం - ప్రవాహాన్ని తట్టుకొనే సామర్థ్యం 13.9లక్షల క్యూసెక్కులకు..



**గుంటూరు, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** రాజధాని అమరావతి వరద ప్రవాహ దుర్భేద్యంగా మారనుంది. దీనికోసం కృష్ణానది కుడి కరకట్టను ప్రభుత్వం భారీ వ్యయంతో ఆధునికీకరిస్తోంది. వరద ముంపు నుంచి నదీతీర గ్రామాలను రక్షించడానికి సుమారు ఏడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ కరకట్టను ఇప్పుడు 24 మీటర్ల వరకూ విస్తరిస్తున్నారు. ఎంతటి భారీ వరద ప్రవాహం వచ్చినప్పటికీ అమరావతికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా రక్షణ కవచాన్ని అభివృద్ధి చేస్తున్నారు. దీనితో పాటు రాజధాని అమరావతి మౌలిక రహదారుల సముదాయంలో భాగంగా కరకట్టను ఈ1 రోడ్డుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులు పూర్తయితే విజయవాడ నుంచి వచ్చే ప్రయాణికులు ప్రకాశం బ్యారేజీ దిగిన వెంటనే ఈ రోడ్డు మీదుగా నేరుగా అమరావతికి చేరుకోవచ్చు. కృష్ణానదికి వరదలు వచ్చిన సమయంలో తీర గ్రామాలకు రక్షణగా కుడి కరకట్టను 1954లో నిర్మించారు. మొత్తం 22 కిలోమీటర్ల పొడవు, 18 అడుగుల (5.50 మీటర్ల) వెడల్పున సింగిల్ లైన్ రోడ్డు

4లో


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని





అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి Sukeerthi ఆసుపత్రి సందర్శన



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే శ్రీ సుధీర్ రెడ్డి నాగోల్‌లోని Sukeerthi ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న రోగిని పరామర్శించి, ధైర్యం చెప్పారు. రోగితో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్వయంగా మాట్లాడి, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎలాంటి పరిస్థితుల్లోనూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని సూచించారు. రోగికి నైతికంగా, మానసికంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే రోగి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అవసరమైన వైద్య సహాయం అందేలా వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మానసిక ఒత్తిడి లేదా జీవితంలో తీవ్రమైన సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైద్య నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తమను పరామర్శించి, ధైర్యం చెప్పినందుకు రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మిగనూరు నివాసి కి రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రొఫెసర్ అవార్డు



**ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరము రాష్ట్రస్థాయిలో విద్యాబోధన యందు ఉత్తమ ప్రతిభ చూపిన ఉపాధ్యాయులకు ఇచ్చే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కింద శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి లో భౌతిక శాస్త్ర విభాగాధిపతి గా ఉన్న ఎమ్మిగనూరు నివాసి బి దేవ ప్రసాద్ రాజు కి ఉత్తమ ప్రొఫెసర్ అవార్డు ప్రకటించింది .ఈనెల 5వ తేదీ విజయవాడలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం లో కి బి దేవ ప్రసాద్ రాజు ఈ అవార్డును అందచేస్తారు.

# బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా నిరసన కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రతినిధి,వన్ నేషన్ , సెప్టెంబర్ 04:** బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా మహిళల పోరుబాట కార్యక్రమంలో భాగంగా కొత్తపేట్ డివిజన్ పరిధిలోని ఓమిని హాస్పిటల్ నుంచి జైన్ మందిర్ వరకు బారాస పార్టీ మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీల అమలుకోసం మహా పోరాటం అని,మహిళలకు ఇచ్చిన హామీల అమలు నెరవేర్చాలని తెలిపారు.అలాగే గత ఎన్నికల సమయంలో మహిళలకు ప్రకటించిన రూ.2,500 ఆర్థిక సాయం వెంటనే అమలు చేయాలి, కేసీఆర్ కిట్ పథకాన్ని పునరుద్ధరించాలని,కల్యాణలక్ష్మి,షాదీముబారక్ తదితర హామీలను అమలు చేయాలని, మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.మహిళల హక్కుల కోసం.మహిళలే ముందుకు సాగుతూ,హామీల అమలుకోసం ఐక్యంగా పోరాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,సీనియర్ మహిళలు,పలు డివిజన్ల మహిళా అధ్యక్షురాలు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షులుగా పరమేష్ మాదిగ, కొత్త నరేష్ మాదిగ నియామకం



**మేడ్చల్, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ చంద్రపురి కాలనీ పానుగంటి బాలయ్య కమిటీ హాల్లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కేశపాక రామచందర్ మాదిగ ,మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు హాజరయ్యారు. కాప్రా మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా, పరమేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మొగిలిపాక రమేష్, మహాజనహుజన సోషలిస్ట్ పార్టీనూతనఅధ్యక్షులుగా కొత్తనరేష్ మాదిగ, అధికార ప్రతినిధిగాసామి నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోయాడ వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షులు జేసుదాస్ చక్రవర్తి,సీనియర్ జర్నలిస్టులు కొన్నె వేణు, అంబాలవిష్ణు, వెంకటేష్, గాదరి స్వామి,శీను, సీనియర్ నాయకులు మాట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కరువు బారిన పడి ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన

# రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి- సిపిఎం




**ఎమ్మిగనూరు : సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** కరువు బారిన పడి ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ నందు సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ జనరల్ బాడీ సమావేశం సిపిఎం కార్యదర్శి గోవిందు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ వి నో ప్రభావం వల్ల వర్షాలు సరిగా పడక జిల్లాలో రైతులు ఖరీఫ్ సీజన్లో పూర్తిగా నష్టపోయారని, అటువంటి రైతులకు వ్యవసాయ ఖర్చులతో పాటు నష్టపరిహారం ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అంతర్జాతీయంగా యుద్ధం వల్ల అమెరికా విధానాల వల్ల మన దేశంలో రైతులు అనేక భారాలతో విత్తనాల ధరలు, పురుగుమందుల ధరలు, వ్యవసాయ ఖర్చులు పూర్తిగా పెరిగిపోయి, ఇప్పటికే సంక్షోభంలో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం పండిన పంటలకు గిట్టుబాటు ధర కూడా లేక రైతులు రుణగ్రస్తులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రధాని మన సమస్యలు పట్టించకుండా, రైతులకు జరిగిన నష్టాన్ని సహాయం అందించకుండా, దేశ ప్రజల సమస్యలను పక్కన పెట్టడం వల్లే ఇటీవల యువత జన్ జెడ్, జనాల్ఫా పేరుతో పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల కరువును పట్టించుకోకుండా స్థానిక ఎన్నికల సమరానికి వెళితే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు. పట్టణాలలో పిపిపి విధానాలతో మునిసిపాలిటీలను ప్రైవేటీకరిస్తే, ప్రజలు చూస్తూ ఊరుకోరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఎన్నికల కంటే ముందే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కార్యదర్శి గోవిందు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో అర్హులైన వారికి అందరికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణంలో వీధులలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు రాముడు, లక్ష్మీనరసయ్య, రమేష్, సురేష్, కృష్ణ, ఆంథోని, గోవర్ధనమ్మ, నీరజ, శివలక్ష్మి, రవికుమార్, నామాల రాముడు, తిమ్మన్న పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి

# 1000 రోజుల సంక్షేమ పాలన



**రంగారెడ్డి, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మూడు కార్పొరేషన్ల డివిజన్ అదక్షులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కీచ్ అన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తోందని కొనియాడారు. మహిళ లకు ప్రాధాన్యత: కాంగ్రెస్ పాలనలోనే మహిళలకు సముచిత స్థానం దక్కిందని, వివిధ సంక్షేమ పథకాల ద్వారా మహిళ సాధికారతకు బాటలు వేశామని తెలిపారు.

యువతకు భవిష్యత్తు: యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుతూ, వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

ప్రతిపక్షాలపై ధ్వజమెత్తు: గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఏడుదొడ్ల సురేందర్ రెడ్డి, చల్ల బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలంతో పాటు స్థానిక డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయం



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్):** తొలి మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ సేవలు చిరస్మరణీయమని ముదిరాజ్ సంఘం చీఫ్ అడ్వైజర్ వికే మహేష్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మురాడి యాదగిరి లు అన్నారు. మల్కాజ్గిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో యాదవ నగర్ సంఘం భవనంలో శుక్రవారం హైదరాబాద్ మొదటి మేయర్ కృష్ణస్వామి 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వికే మహేష్, యాదగిరి, వెంకటేష్ లు హాజరై కొరివి కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆవిర్భావ్
తండ్రి పేరు రాఘవేందర్, తల్లి పేరు లక్షణ,
ఓల్డ్ బోయిన్ పల్లి, హైదరాబాద్.

## 'ఇంటింటికీ' @ కోటి..

(1వ పేజీ తరువాయి)

స్థానిక అవసరాలను, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సలహాలు, సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారాన్ని చూపే విధంగా పార్టీ శ్రేణులు పనిచేశాయి. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములయ్యారు. గొప్ప మైలురాయిని సాధించిన పార్టీ శ్రేణులను లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అభినందించారు.

### 40 రోజుల్లో రికార్డులు

ఒకే రోజులో అత్యధికంగా 19,405 బూత్‌లలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఒకే రోజులో ఏకంగా 28,397 మంది కార్యకర్తలు క్షేత్రస్థాయి పర్యటనల్లో పాల్గొన్నారు.







శ్రీ కృష్ణుడు వేషధారణలో మెరిసిపోతు సాంప్రదాయ వస్త్రాలు, ఆభరణాలతో అలరిస్తున్న చిన్నారి పూర్విక ఐరా.
తల్లిదండ్రులు: కె.ప్రేమ్ సాయి, అనుప్రియ - గాజుల రామారం, కూకట్‌పల్లి, హైదరాబాద్.





హైదరాబాద్, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్): శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, వేషధారణలో మెరిసిపోతు సాంప్రదాయ వస్త్రాలు, ఆభరణాలతో అలరిస్తున్న చిన్నారులు శ్రీయాన్,మాన్విక్..

# తూప్రాన్ గీతామందిర్ వద్ద ఘనంగా శ్రీకృష్ణ గోకులాష్టమి వేడుకలు

**- వెన్న కోసం ఉట్టి కొట్టిన చిన్ని కృష్ణులు - గోపిక--శ్రీకృష్ణ వేషధారణలతో అలరించిన చిన్నారులు - భక్తిప్రపత్తులతో మహిళామూర్తుల కోలాటం - గోపాలకృష్ణుని సేవా శోభాయాత్రతో ఆధ్యాత్మిక శోభ**









**తూప్రాన్, సెప్టెంబర్ 4, (వన్‌నేషన్):** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని తూప్రాన్ పట్టణంలోని గీతా మందిరం వద్ద గోకులాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, భక్తి ప్రపత్తులతో, ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించారు. విద్యుత్ దీపాల కాంతులతో గీతా మందిరం పరిసరాలు దేదీప్యమానంగా వెలిగిపోగా, గోపిక--శ్రీకృష్ణుల వేషధారణలో చిన్నారులు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. చిన్ని కృష్ణులు ఉట్టిని కొట్టి వెన్న కోసం చేసిన సందడి, ఉట్టి కొట్టేందుకు పడిన ముద్దు ముద్దు పాట్లు భక్తులను, ప్రేక్షకులను అలరించాయి. చిన్నారుల కేరింతలు, భక్తి గీతాలు, శ్రీకృష్ణుని నామస్మరణలతో గీతా మందిరం పరిసరాలు గోకుల వాతావరణాన్ని తలపించాయి. గోపికల వేషధారణలో చిన్నారులు, కృష్ణుడి వేషంలో బాలలు చేసిన సందడి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం గోపాలకృష్ణుని సేవా శోభాయాత్రను తూప్రాన్ పట్టణ పురవీధుల గుండా వైభవంగా నిర్వహించారు. డీజే సౌండ్స్, భక్తి గీతాలు, విద్యుత్ దీపాల అలంకరణల నడుమ సాగిన శోభాయాత్ర భక్తజనులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళామూర్తులు భక్తిశ్రద్ధలతో కోలాటం ఆడుతూ శోభాయాత్రలో పాల్గొని పురవీధులను ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపారు.

గీతా మందిరం నుంచి ప్రారంభమైన గోపాలకృష్ణుని శోభాయాత్ర సినిమా టాకీస్ రోడ్డు, ప్రధాన రహదారి, శివాలయం, మున్సిపల్ కార్యాలయం, హైస్కూల్, పాత మార్కెట్, సుభాష్ విగ్రహం, పోలీస్ స్టేషన్, బస్టాండ్, వినాయక నగర్, గాంధీనగర్, బ్రాహ్మణ వీధి, కిందివాడ మీదుగా తిరిగి గీతా మందిరానికి చేరుకుంది. శోభా యాత్రలో మహిళలతోపాటు పురుషులు సైతం సంప్రదాయ తెల్లటి దుస్తులు ధరించి భక్తిశ్రద్ధలతో పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. తూప్రాన్ పట్టణ పురవీధులన్నీ "గోవిందా... గోవిందా...", "జై శ్రీకృష్ణ" నినాదాలతో మార్మోగగా, ఎక్కడ చూసినా భక్తి పరవశం వెల్లివిరిసింది. చిన్నారుల అమాయకమైన కృష్ణ వేషాలు, గోపికల సందడి, మహిళామూర్తుల కోలాటాలు, విద్యుత్ కాంతుల అలంకరణలతో తూప్రాన్ పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఈ కార్యక్రమంలో నేతి నగేష్ గుప్త, కోవూరు శ్రీనివాస్ గుప్త, బుక్క అశోక్, పల్లెర్ల బాలేష్ గుప్త, నేతి బాల వీరయ్య గుప్త, ఆంజనేయులు గుప్త, మంజు బేకరీ లక్ష్మణ్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, లయన్ డాక్టర్ సి.ఆర్. జానకిరామ్ గౌడ్ తో పాటు పలువురు భక్తులు, మహిళామూర్తులు, యువకులు, చిన్నారులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. భక్తి, భజనలు, కోలాటాలు, చిన్నారుల కృష్ణ వేషధారణలు, గోపాలకృష్ణుని సేవా శోభాయాత్రతో తూప్రాన్ పట్టణంలో శ్రీకృష్ణ గోకులాష్టమి వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.







# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై కీలక చర్చ

హైదరాబాద్, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్): తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు, వారి హక్కులు మరియు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై చర్చించేందుకు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారిని తెలంగాణ ఉద్యమకారుల నాయకురాలు సజిదా సికందర్ మరియు అనిల్ అన్న ఈరోజు కలిశారు. ఈ సందర్భంగా రానున్న ఈ నెల 7వ తేదీ అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అసెంబ్లీలో సమస్యను లేవనెత్తే అంశంపై చర్చించారు. ఈ విషయంపై తెలంగాణ ఉద్యమకారులందరికీ సమాచారం అందించి, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు జాగృతి కార్యాలయంలో ఈ నెల 6వ తేదీన ఉదయం 10:00 గంటలకు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల హక్కుల కోసం ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఉద్యమకారుల హక్కులు -- మా డిమాండ్. ఎన్నికల హామీల అమలు -- మా హక్కు



# బస్వాపూర్ లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

బస్వాపూర్; సెప్టెంబర్, 4 వన్ నేషన్ : కోహెడ మండలం: బస్వాపూర్ గ్రామంలో శ్రావణ బహుళ అష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి శ్రీకృష్ణుడిని భక్తులు కొలిచారు.దశావతారాల్లో శ్రీకృష్ణ అవతారం విశిష్టమైనదిగా భక్తులు భావిస్తారని పేర్కొన్నారు. భక్తకోటిని పులకింపజేసే పర్వదినాల్లో కృష్ణాష్టమికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. కృష్ణావతారం ప్రేమకు పత్రిక అని, ప్రేమే దైవమని భక్తులు విశ్వసిస్తారని తెలిపారు.జగమంత ప్రేమమయంగా ఉండాలని, ప్రజలను ప్రేమతో కాపాడేందుకు భగవంతుడు ప్రేమ స్వరూపుడై మానవ అవతారం ఎత్తాడని భక్తులు విశ్వసిస్తారు. బాల్యంలో శ్రీకృష్ణుడు గోపికల ఇళ్లలో పాలు, పెరుగు, వెన్నను దొంగిలించి తన స్నేహితులతో కలిసి పంచుకునే వాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శ్రీకృష్ణుడు బాల్య లీలలను స్మరించుకుంటూ భక్తులు భజనలు కీర్తనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.



# ఇలాగైతే పనులు ఎలా పూర్తవుతాయి?

(1వ పేజీ తరువాయి)

ఇతర భవనాల నిర్మాణ పనులు జరుగుతున్న తీరుపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. తాను ఎడ్యుకేషనల్ హబ్‌కు వచ్చి 45 రోజులవుతోందని, కొన్ని నిర్మాణాల పనులు ఆశించిన స్థాయిలో కొనసాగడం లేదన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే గడువులోగా పనులు ఎలా పూర్తి చేస్తారని అధికారులను ప్రశ్నించారు. 2027 మార్చి నాటికి ఎడ్యుకేషనల్ హబ్‌లో అన్ని భవనాల నిర్మాణాలు పూర్తయ్యేలా పనుల వేగం పెంచాలని స్పష్టం చేశారు.

అలాగే, నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని, వాన నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాన్ని నిశితంగా పరిశీలించారు. ఫిజియోథెరపి భవన నిర్మాణ పనులను పరిశీలించిన సీఎం అక్కడున్న కార్మికులతో మాట్లాడారు. ఎన్నిరోజుల నుంచి ఇక్కడ ఎంత మంది పని చేస్తున్నారని ఆయన ఆరా తీయగా, వంద మంది పనిచేస్తున్నామని కార్మికులు చెప్పారు. సీఎం వెంట పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు ఉన్నారు.

# రాజధానికి రక్షణ కవచం!

(1వ పేజీ తరువాయి)

ఉండేది. 12లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకునేందుకు వీలుగా ఈ కరకట్ట సగటు ఎత్తు సుమారు 4.50 మీటర్లు ఉండేలా నిర్మించారు. జలవనరుల శాఖ తనిఖీ అవసరాలతో పాటు పొలాలు, గ్రామాలను వరదల నుంచి రక్షించడానికి నిర్మించిన ఈ మార్గాన్ని రైతులు పంట రవాణాకూ వినియోగించుకునేవారు. 2024లో వచ్చిన వరదల సమయంలో, కృష్ణానదిలో ప్రవాహం 11.43 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. జలవనరుల శాఖ వరదల రికార్డు ప్రకారం, ప్రతి 100 ఏళ్లకు ఒకసారి వరద గరిష్ఠంగా 13.90 లక్షల క్యూసెక్కుల వరకు చేరుకుంటుందని అంచనా వేశారు. కృష్ణానదికి కుడివైపున కరకట్టకు ఆనుకుని రాజధాని నగరం రూపుదిద్దుకుంటోంది. అమరావతిలోని నివాస, పరిపాలనా మౌలిక సదుపాయాలను రక్షించడం, తీవ్ర వర్షపాతం,వరదలను తట్టుకునేలా బలోపేతం చేయడం కోసం 6.90 కిలోమీటర్ల పొడవునా ఉన్న ప్రస్తుత కట్టను నాలుగు లేన్లుగా విస్తరిస్తున్నారు. అందులో భాగంగా కరకట్ట వెడల్పును 5.5 మీటర్ల నుంచి 24 మీటర్లకు, సగటు ఎత్తును 4.50 మీటర్ల నుంచి 6.00 మీటర్లకు పెంచుతున్నారు. విజయవాడ, మంగళగిరి నుంచి అమరావతికి చేరుకునేందుకు కరకట్ట రోడ్డును ప్రత్యామ్నాయ మార్గంగా వినియోగించుకోవడానికి వీలుగా ఈ1 రోడ్డును నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేస్తున్నారు. అమరావతికి ఉత్తరభాగంలో కృష్ణానదికి కుడివైపున 6.90 కి.మీ. కరకట్టను మూడు ప్యాకేజీలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఈ మూడు ప్యాకేజీలకు రూ.443.26 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనావేసి నిధులు విడుదల చేసింది. గత మూడు నెలలుగా కరకట్ట అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి.

# జనతా వారధికి విశేష స్పందన

**- ఎమ్మిగనూరు నియోజకవర్గం బిజెపి అసెంబ్లీ కార్యాలయం**




ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్): రాష్ట్ర పార్టీ సూచనల మేరకు, కర్నూలు జిల్లా ఇంచార్జ్ శ్రీ సంధి రెడ్డి శ్రీనివాసులు గారి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కమ్మతోట రామకృష్ణ గారి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి శ్రీ గురురాజ్ దేశాయ్ గారి సూచనల మేరకు, ఎమ్మిగనూరు నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో నిర్వహించిన "జనతా వారధి" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ గాజుల సురేంద్ర గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడమే జనతా వారధి ప్రధాన ఉద్దేశ్యం. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఈ కార్యక్రమాన్ని ప్రజా సమస్యలకు ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా బీజేపీ నిర్వహిస్తోంది. ప్రజల ద్వారా వచ్చిన సమస్యలను వినతుల రూపంలో స్వీకరించి, సంబంధిత సమస్యలను కర్నూలు జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. కలెక్టర్ గారి ద్వారా ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే విధంగా నిరంతరం కృషి చేస్తాం... ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు బివిఎల్ నారాయణ, బీజేవైఎం కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, ఎమ్మిగనూరు టౌన్ సీనియర్ నాయకులు నాగరాజు, ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి విజయ్ మోహన్, బిజెపి కార్యకర్తలు రంగన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు...

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 4 (వన్‌నేషన్): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ మల్కాజ్‌గిరి నియోజకవర్గం లో శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ పలు ప్రాంతాల్లో సదస్సులు, వంటా వార్పు కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, కేసీఆర్ కిట్టు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు వంటి హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేశాయి.

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.

వృద్ధులు, వికలాంగులు, మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తిస్థాయిలో అందడం లేదని పేర్కొన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## చంద్రగిరి కాలనీలో నిరసన

మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలోని చంద్రగిరి కాలనీలో సూర్యోదయ వెల్ఫేర్ సొసైటీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ హామీల అమలును డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేపీసీ వెంకన్న, జీకే హనుమంతరావు, ప్రభాకర్ గౌడ్, వీరేశం యాదవ్, చిన్న యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర మౌళి, భాగ్యనంద రావు, సాయి గౌడ్, ఫరీద్, చందు, హేమంత్ పటేల్, బాలకృష్ణ, మారేడి రాజశేఖర్ రెడ్డి, పేపర్ శ్రీను, శేఖర్ గౌడ్, మహేష్, రాజు, నర్సింగరావు, మల్లేష్ యాదవ్, సాయి సాగర్, శ్రీరాములు, గౌస్, ఇమ్రాన్, ఉపేందర్, హిట్ల శీను, నజీర్, అరుణ్, శంకర్రావు, రాజేష్ గౌడ్, అవినాష్, నవీన్ రాజ్, సునీత, అనిత, లక్ష్మి, ఆనంద్, వైశాలి, రజిత, శ్రీదేవి, అన్నమ్మ, అరుంధతి, ఉషా, జ్యోతి, సుల్తానా, ఫర్హానా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**